**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 5 ఏప్రిల్, 2022.**

## విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేటాయించిన బొగ్గుగనులను రద్దు చేయడం దుర్మార్గం

**- సిపిఐ(ఎం) ఖండన**

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేటాయించిన ఝార్ఖండ్‌లోని "రబోది మైన్స్"ను రద్దు చేయడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండిస్తున్నది.

133 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వులున్న రబోది గనుల విలువ సుమారు 375 కోట్లు ఉంటుంది. ఇంతవరకూ విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేటాయించిన గనులలో ఇది ముఖ్యమైనది. దీన్ని కేంద్ర ప్రభుత్వం మైన్స్ శాఖ ప్రతిపాదించిన ధర కంటే కేవలం 6% ధరకు 10 నెలల అనుభవం మాత్రమే ఉన్న ట్వంటీ ఫస్ట్ సెంచరీ అనే మహారాష్ట్ర కంపెనీకి కేటాయించింది. చట్ట ప్రకారం విశాఖ స్టీల్‌కు కేటాయించిన బొగ్గు గనులను నూరు శాతం అమ్మకంలో ఉన్నదనే నెపంతో ప్రైవేట్ కంపెనీలకు కేటాయించడం చట్ట వ్యతిరేకం. ఇది దుర్మార్గమైన చర్య. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నాశనం చేయాలనే కుట్రలో భాగంగానే విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేటాయించిన గనులను రద్దు చేసి ప్రైవేట్ కంపెనీకి కేటాయించారు. ప్రైవేటు కంపెనీకి కేటాయించిన గనులను రద్దు చేసి తిరిగి విశాఖ స్టీల్‌ప్లాంట్‌కే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కున్న ఏకైక సమస్య స్వంత గనులు లేకపోవడం. ఇనుప ఖనిజం గనులు ఒక్కటీ లేదు. చాలా కాలం తరువాత చట్ట ప్రకారం బిడ్డింగ్‌లో వచ్చినటువంటి రబోది గనులను రద్దు చేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నాం. స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర ప్రభుత్వం యొక్క కక్షసాధింపులో భాగమే ఇది. కేంద్ర ప్రభుత్వం యొక్క ఈ చర్యలను సిపిఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి